

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

నీట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకే అవకాశం

గోమెన్ మెడికల్ యూనివర్సిటీ బెలారుస్ వైస్ డీన్ డాక్టర్ ఇహర్ పాల్ట్సా

బంజారాహిల్స్: యూరోపియన్ కెరికలం, ప్రమాణాలతో పాటు ప్రపంచ ప్రఖ్యాతమైన సోవియట్ బోధనా సరళిని వినియోగిస్తూ వైద్య విద్య కోర్సుల నిర్వహణలో యూరప్ తూర్పు భాగంలో బెలారుస్ దేశంలో గోమెన్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీ ఎంతో మంది వైద్య విద్యార్థులను తయారు చేస్తున్నదని గోమెన్ మెడికల్ యూనివర్సిటీ బెలారుస్ వైస్ డీన్ డాక్టర్ ఇహర్ పాల్ట్సా తెలిపారు. మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్ట్‌నర్ వి.రాజారాం, డైరెక్టర్ లావణ్యతో కలిసి శనివారం బంజారాహిల్స్‌లోని ఫార్చున్ వల్లభ హోటల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తి భద్రత, నాణ్యమైన విద్యాబోధనతో విదేశీ విద్యార్థులను అందునా భారతీయ విద్యార్థులను ఈ యూనివర్సిటీ అధిక సంఖ్యలో ఆకర్షిస్తోందన్నారు. ప్రతి టాపిక్‌పై వారం చివర పరీక్షలు, వైవా వంటి నిబంధనలతో విద్యాభ్యాసం, ఖచ్చితమైన ప్రామాణికాలతో కొనసాగుతుందన్నారు. మెడికో అబ్రాడ్ గత 16 ఏళ్లుగా ప్రతి



సమావేశంలో మాట్లాడుతున్న వైస్ డీన్ డాక్టర్ ఇహర్ పాల్ట్సా

మధ్య తరగతి కుటుంబంలో ఒక డాక్టర్ కావాలనే లక్ష్యంతో విదేశాల్లో వైద్య విద్యాభ్యాసాన్ని ప్రోత్సహిస్తూ వందలాది మంది విద్యార్థుల ఆశయాలకు వారధిగా నిలబడిందని రాజారాం తెలిపారు. బెలారుస్‌లో వైద్య విద్యపై అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది నుంచి నీట్‌లో అర్హత సాధించిన వారినే తీసుకుంటున్నామన్నారు.